పరామర్శ.. ఆర్థిక సాయం

మారుతీనగర్, ఆగస్టు 26 : పట్టణానికి చెందిన అల్లె రామస్వామి ఇటీవల సౌదీ అరేబియాలో గుండెపోటుతో మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని సోమవారం పద్మశాలీ సంఘ సభ్యులు పరామర్శించారు. రూ.5116 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మృతదేహం స్వగ్రామానికి తీసుకువచ్చేందుకు తమ వంతు కృషి చేస్తానన్నారు. ఇక్కడ సంఘ ఉపాధ్యక్షులు సంకు ఆనంద్, ప్రదాన కార్యదర్శి భీమనాతి సత్యం, బేతు భాస్కర్, నాగరాజు, సత్యం, గంగాధర్, గణేష్, శ్యాం, శ్రీనివాస్ ఉన్నారు.

కోటేశుడి సన్నిధిలో జిల్లా జడ్జి నారాయణ

వెల్గటూర్, ఆగస్టు 26 : కోటిలింగాల కోటేశ్వరస్వామిని సోమవారం జగిత్యాల జిల్లా జడ్జి నారాయణ దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన జడ్జికి అర్చకులు పూర్ణకుంభంతో పలికగా స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం స్వామి వారి తీర్థ, ప్రసాదాలు అందజేసి శేషవస్త్రం అందజేశారు. కార్యక్రమంలో ఆల య ఈవో కాంతారెడ్డి, అర్చకులు సంజీవ్ శర్మ, నాగరాజు శర్మ, అన్వేశ్ ఉన్నారు.

విద్యుత్ తీగెల చోరీ

మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 26: మెట్‌పల్లి మండలం మెట్లచిట్టాపూర్ లో వ్యవసాయ మోటర్లకు చెందిన కరెంట్ తీగెలను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు రైతులు వాపోయారు. ఆదివారం రాత్రి వరదకాలువ వెంబడి ఉన్న మోటర్లకు స్టాటర్ నుంచి ఉండే విద్యుత్ తీగలను కత్తిరించి ఎత్తికుపోయినట్లు పేర్కొన్నారు. సోమవారం మోటర్లు స్టార్ట్ చేద్దామని చూడగా తీగెలు కట్ చేసి ఉన్నాయని తెలిపారు. సుమారు 20 మోటర్ల తీగలు చోరీకి గురయ్యాయని, ఒక్కొక్కరికీ రూ. 5 వేల చొప్పున రూ. లక్ష వరకు నష్టం వాటిల్లినట్లు చెప్పారు.

నేడు వైష్ణవ కృష్ణాష్టమి

ధర్మపురి,ఆగస్టు26: ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మంగళవారం వైష్ణవ కృష్ణాష్టమి సందర్భంగా ఆలయంలో గల బలరామకృష్ణ స్వామి, అనుబంధ ఆలయమైన శ్రీవేణుగోపాల స్వామివారికి ప్రత్యేక పూజలు, హారతి, మంత్రపుష్పం ఘనంగా నిర్వహించనున్నామని ఈవో శ్రీనివాస్ తెలిపారు. ఈ నెల 28న క్షేత్రంలోని ఇసుక స్తంభం వద్ద ఉట్ల పండుగ ఉంటుందన్నారు.

'రుణమాఫీ'లో సర్కారు విఫలం

- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల
- లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మల్లాపూర్: ఎమ్మెల్యే సంజయ్ కు రుణమాఫీ కాని వారి లిస్ట్‌ను అందజేస్తున్న గ్రామ రైతులు

మల్లాపూర్, ఆగస్టు 26: రైతుల పంట రుణాల మాఫీలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల ధ్వజమెత్తారు. ఎన్నికల ముందర మోస పూరిత గ్యారెంటీలతో ఊదరగొట్టిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత నట్టేటా ముంచిందని మండిపడ్డారు. సోమవారం రాఘవపేటలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో 60 మంలబ్ధిదారులకు రూ. 14.60 లక్షల విలువైన సీఎం సహాయనిధి చెక్కుల పంపీణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి రుణమాఫీ చేస్తానని రాష్ట్రంలోని దేవుళ్లపై ఒట్టు వేశాడని, ఇలాంటి సీఎంను ఎక్కడా చూడలేదన్నారు. ఏకకాలంలో మాఫీ చేస్తానని మాట తప్పారని, కేవలం 40 శాతం మాత్రమే రైతులకు రుణమాఫీ వచ్చిందన్నారు. ఒక రాఘవపేట గ్రామంలోనే సుమారు 454 మంది రైతులకు రుణమాఫీ రాకపోవడమే ఇందుకు నిదర్శనమన్నారు. అనంతరం ఎమ్మెల్యేకు గ్రామానికి చెందిన కొందరు రుణమాఫీ రాని రైతుల వివరాల జాబితాను అందజేశారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ నేరేళ్ల మోహన్ రెడ్డి, నాయకులు దేవ మల్లయ్య, ఏనుగు రాంరెడ్డి, నత్తి నర్సయ్య, నరేష్, శరత్, నాగేష్, రవి, రాకేష్, దేవరెడ్డి, రాజిరెడ్డి, గంగారెడ్డి పాల్గొన్నారు.

సహాయనిధి చెక్కుల పంపిణీ..

కోరుట్ల, ఆగస్టు 26: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప 28 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 7. 88 లక్షలు, వివిధ గ్రామాలకు చెందిన 15 మందికి రూ. 4. 28 లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదరికంతో బాధ పడుతూ ఆనారోగ్యాల బారిన పడుతున్న వారు సీఎంఆర్ఎఫ్ కోసం నేరుగా కలువాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చీటి వెంకట్రావు, దారిశెట్టి రాజేష్, పేర్ల సత్యం, కాశిరెడ్డి మోహన్‌రెడ్డి, అన్వర్, నత్తి రాజ్‌కుమార్, జాల వినోద్‌కుమార్, బాబా, కేతిరెడ్డి భాస్కర్‌రెడ్డి, పొట్ట సురేందర్ పాల్గొన్నారు.

మారుతీనగర్, ఆగస్టు 26 : మెట్‌పల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల మెట్‌పల్లి పట్టణంలోని 45 మందికి గాను రూ.10లక్షల 89వేల విలువైన చెక్కులతో పాటు మెట్‌పల్లి మండలంలోని 37 మందికి గాను రూ.10లక్షల 3వేల విలువైన చెక్కులను పంపిణీ చేశారు.

దుబ్బ రాజన్న సన్నిధిలో శ్రావణ సందడి

- చివరి శ్రావణ సోమవారం కావడంతో కిటకిటలాడిన ఆలయం

దుబ్బరాజన్న ఆలయంలో స్వామివారి దర్శనానికి క్యూలైన్లో భక్తులు

సారంగాపూర్, ఆగస్టు 26: మండలంలోని పెంబట్ల దుబ్బరాజేశ్వరస్వామి ఆలయంలో శ్రావణ సందడి కనిపించింది. చివరి సోమవారం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయంలో స్వామి వారికి అభిషేకాలు, అన్న పూజలు చేశారు. కోడె, కుంపటి మొక్కులు చెల్లించుకుకున్నారు. నిలువెత్తు బెల్లం పంచి పెట్టారు. అలాగే మండలంలోని బీర్‌పూర్ లక్ష్మీనర్సింహస్వామి, రేచపల్లి జగన్నాథ స్వామి, గండి వేంకటేశ్వర స్వామి, తుం గూర్ వేణుగోపాల స్వామి, కొల్వాయి రామాలయాల్లో భక్తుల రద్దీ కనిపించింది. మాజీ జడ్పీటీసీ మేడిపెల్లి మనోహర్‌రెడ్డి, సీఈవో కాంతారెడ్డి, ట్రాస్ట్ పౌండర్ పొరండ్ల శంకరయ్య, జూనియర్ అసిస్టెంట్ రజినికాంత్ పూజలు చేశారు.

నేడు గోపాల కాలువలు..

దుబ్బ రాజేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం సాయంత్రం గోపాల కాలువలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు సీఈవో కాంతారెడ్డి తెలిపారు. ఏటా శ్రావణమాసం చివరి మంగళవారం ఆలయ ఆవరణలో సాయంత్రం గోపాల కాలువలు తీయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. భక్తులు తరలిరావాలని కోరారు. ఇందుకు అన్ని ఏర్పాట్లు చేశామని వెల్లడించారు.

ముకుందా..ముకుందా..

- జిల్లావ్యాప్తంగా కృష్ణాష్టమి వేడుకలు
- ఉట్టికొట్టి సందడి చేసిన యువతీయువకులు

జగిత్యాల రవీంద్రప్లేస్కూల్‌లో..

కోరుట్ల: ఉట్టికొడుతున్న యువకులు

జగిత్యాల/ ఇబ్రహీంపట్నం/ కథలాపూర్/ రాయికల్/ మేడిపల్లి/ కోరుట్ల/ మెట్‌పల్లి రూరల్/కోరట్ల రూరల్ ఆగస్టు 26 : జిల్లా వ్యాప్తంగా కృ ష్ణాష్టమి వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు రాధాగోపాలుర వేషధారణలో ఆకట్టుకున్నారు. సాయంత్రం వేళ కూడళ్లలో యువతీయువకులు ఉట్టి కొట్టి సందడి చేశారు. విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందించారు. జగిత్యాలలోని రవీంద్ర ప్లే స్కూల్‌లో చిన్నారులు చేసిన గోపిక కృష్ణుడి వేషధారణలు ఆ కట్టుకున్నాయి. ఉట్టి కొట్టిన చిన్నారులను పాఠశాల నిర్వాహకులు కే సుమన్‌రావు బహుమతులు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్ రావు, హరిచరణ్ రావు, కిషన్, మౌనికరావు, రాజు ఉన్నారు. ఇబ్రహీంపట్నం, కథ లాపూర్, మేడిపల్లి మండలాల్లో కృష్ణాష్ట మి వేడుకలు నిర్వహించారు. ప్రధాన కూడళ్లలో యువతీయువకులు ఉట్టికొట్టారు.రాయికల్ మండలంలోని ఉప్పుమడుగు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులతో శ్రీకృష్ణ, గోపిక వేషధారణ వేయించి పాఠశాలల్లో ఉట్టి కొట్టించారు. మెట్‌పల్లి రూరల్ మండలంలోని వెల్లుల, జగ్గసాగర్, ఆత్మకూర్, బండలింగాపూర్, మేడిపల్లి, వేంపేట, చౌలమద్ది గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఉట్లను యువజన సంఘాల సభ్యులు కొట్టి వేడుకలు జరిపారు. కోరుట్ల రూరల్ మండలంలోని అయిలాపూర్ గ్రామంలోని శ్రీ భగవాన్ సత్యనంద మహర్షి గీతా ఆశ్రమంలోని శ్రీ మురళికృష్ణ ఆలయంలో స్వామి వారికి ప్రత్యేకపూజలు, హోమం, తదితర పూజలు నిర్వహించారు. హాజరైన భక్తులకు అన్నదానం చేశారు. ధర్మారం సురభి గోశాలలోని శ్రీకృష్ణుని ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు.

కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

కోరుట్ల రూరల్, ఆగస్టు 26 : మండలంలోని అయిలాపూర్‌లో అయిలాపూర్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. రేకుర్తి కంటి దవాఖాన చైర్మన్, వైస్‌చైర్మన్ లయన్ కొండ వేణుమూర్తి, లయన్ సురేశ్ సహకారంతో ఏర్పాటు చేసిన క్యాంపులో వైద్యులు 200 మంది రోగులకు కంటి పరీక్షలు చేసి మందులను అందజేశారు. 85 మందికి మోతె బిందు ఆపరేషన్ కోసం రేకుర్తి దవాఖానకు పంపనున్నట్లు తెలిపారు. అయిలాపూర్ లయన్స్‌క్లబ్ అధ్యక్షులు నగునూరి గంగాధర్‌గౌడ్, కార్యదర్శి దికొండ రాజనర్సయ్య, కోశాధికారి మాట్లా అశోక్, సభ్యులు, అల్లాడి ప్రవీణ్, ఆడెపు మధు, చెలుమెల్ల కిరణ్, కుందారం మహేందర్, కోల ర ఘు, జక్కని ధనుంజయ్, సంతోష్, చం ద్రప్రకాశ్, శ్రీనివాస్, విశాల్, వెంకటస్వామి, కిరణ్, నరేశ్, రాజలింగం ఉన్నారు.

యువకుడి రక్తదానం

మేడిపల్లి, ఆగస్టు 26 : జగిత్యాల లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో రాజు అనే మహిళ అనారోగ్యంతో చికిత్స కోసం చేరింది. డాక్టర్ పరీక్షించి ఆమెకు 'ఏబీ' పాజిటీవ్ రక్తం ప్లాస్మా అవసరమని కుటుంబసభ్యులకు తెలిపారు. కుటుంబసభ్యులు బక్కూరి పౌండేషన్ చైర్మన్ బక్కూరి నరేశ్‌ను సంప్రదించగా ఆయన సూచన మేరకు స్పందించిన భీమారం మండలం కమ్మరిపేటకు చెందిన అడువాల రమేశ్ సోమవారం హాస్పిటల్‌కు వెళ్లి రక్తం ప్లాస్మా దానం చేశాడు.

పాపన్న విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

భూమిపూజ చేస్తున్న నాయకులు

మల్లాపూర్, ఆగష్టు 26: మల్లాపూర్ నంది చౌరస్తాలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటుకు సోమవారం పాపన్న సంఘం మండలాధ్యక్షుడు బండి లింగస్వామిగౌడ్ భూమి పూజ చేశారు. ఇక్కడ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్‌గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చర్లపల్లి రాజేశ్వర్‌గౌడ్, నియోజకవర్గ అధ్యక్షుడు ఏపూరి శ్రీనివాస్‌గౌడ్, ప్రధానకార్యదర్శి నాయిని శ్రీనివాస్‌గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ వేంపేట నర్సారెడ్డి, మాజీ జడ్పీటీసీలు సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎలాల జలపతిరెడ్డి, నాయకులు రంగు రామాగౌడ్, ముద్దం సత్యంగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, ఆనంద్‌గౌడ్, శరత్‌గౌడ్, సత్యం, లక్ష్మీరాజం, రాజు, అనిల్, స్వామి, అజయ్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

'జ్ఞానోదయ' విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సమ్మేళనంలో పాల్గొన్న జ్ఞానోదయ డిగ్రీ కాలేజీ పూర్వ విద్యార్థులు

మెట్‌పల్లి,ఆగస్టు26: పట్టణంలోని జ్ఞానోదయ డిగ్రీ కళాశాలకు చెందిన 2005-08 బ్యాచ్ డిగ్రీ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆటపాటలతో సందడి చేశారు. గురువులను ఘనంగా సత్కరించారు. విందారంగించి భారమైన హృదయాలతో వీడ్కోలు చెప్పుకుంటూ ఇండ్లకు వెళ్లిపోయారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ రాజు, లెక్చరర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

రోగులకు పండ్ల పంపిణీ

కోరుట్ల, ఆగస్టు 26: కోరుట్ల ప్రభుత్వ దవాఖానలో సోమవారం అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ బాల గంగాధర శాస్త్రి జన్మదినం సందర్భంగా క్లబ్ ప్రతినిధులు సోమవారం రోగులకు పండ్లు, పంపిణీ చేశారు. క్లబ్ బాధ్యులు కటుకం రాజేం ద్రప్రసాద్, సురేందర్, గోనె శ్రీహరి, కట్కం మల్లికార్జున్, క్యాతం ప్రసాద్, రుద్ర సుధాకర్, రమేశ్, రాజేశ్‌ఖన్నా ఉన్నారు.

సీసీ కెమెరా యూనిట్‌ను ప్రారంభిస్తున్న జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

- జగిత్యాల ఎస్పీ అశోక్‌కుమార్
- సుభాష్‌నగర్‌లో సీసీ కెమెరాల ప్రారంభం

మెట్‌పల్లి,ఆగస్టు26: సీసీ కెమెరాలు నేరాల నియంత్రణ సాధ్యమని జగిత్యాల ఎస్పీ అశోక్‌కుమార్ అన్నారు. సోమవారం మెట్‌పల్లి పట్టణం సుభాష్‌నగర్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకున్న కాలనీ వాసులను అభినందించారు. నేరపూరిత ఘటనలు జరిగినా, అనుమానస్పద వ్యక్తులు కన్పించినా, దొంగతనాలు జరిగినపుడు దొంగలను పట్టుకనేందుకు సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తాయన్నారు. ప్రతి వార్డులోని ప్రజలు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం పోలీస్ సబ్‌డివిజనల్ అధికారి కార్యాలయంలో పండ్ల మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు, సీఐ నిరంజన్‌రెడ్డి, ఎస్ఐ చి రంజీవి, రాజు, నాయకులు చెర్లపల్లి రాజేశ్వర్‌గౌడ్, సంగు గంగాధర్, బొడ్ల రమేశ్, ఆకుల ప్రవీణ్, జెట్టి లింగం, ఎర్రోళ్ల హన్మాండ్లు, పుప్పాల లింబాద్రి, భూమారెడ్డి తదితరులు ఉన్నారు.

కారోబార్ల సమస్యలు పరిష్కరించండి

ఆది శ్రీనివాస్‌కు విన్నవిస్తున్న కారోబార్లు

మేడిపల్లి, ఆగస్టు 26: సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను సోమవారం కారోబార్లు విన్నవించారు. అర్హులకు పంచాయతీ కార్యదర్శులుగా ఉద్యోగోన్నతి కల్పించాలని కోరారు. సోమవారం మేడిపల్లిలో ఆదిశ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించి సీఎం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఆకుల కిరణ్‌రెడ్డి, కారోబార్లు పోతు సురేశ్, తోగిటి సత్యనారాయణ, అజీజ్‌పాషా, శ్రీనివాస్, చంటి, గంగాధర్, సురేందర్, శేఖర్, రమేశ్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

చలిగల్‌లో వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్ జైపాల్‌రెడ్డి

జగిత్యాల రూరల్, ఆగస్టు 26: సీజనల్ వ్యాధుల వ్యాప్తిపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా మా తాశిశు సంరక్షణ ప్రోగాం ఆఫీసర్ డాక్టర్ ముస్కు జైపాల్‌రెడ్డి ప్రజలకు సూచించారు. సోమవారం జగిత్యాల రూరల్ మండలం చలిగల్‌లో ఉచిత వైద్య శిభిరం ఏర్పా టు చేసి గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇండ్ల ఆవరణల్లో నీరు నిల్వ ఉం డ కుండా జాగ్రత్తలు తీసుకోవాలని, దోమతెరలు వాడాలన్నారు. డెంగ్యూ, మలేరియా రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యశిబ్బంది పాల్గొన్నారు.

రైతు మహాధర్నాను విజయవంతం చేయాలి

వెల్లుల్లలో మహాధర్నా కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 26: డిమాండ్ల సాధనకై ఈనెల 29న మెట్‌పల్లిలో నిర్వహించే అఖిలపక్ష రైతు మహాధర్నాను విజయవంతం చేయాలని రైతు సంఘం నాయకులు మామిడి నారాయణరెడ్డి కోరారు. సోమవారం మండలంలోని వెల్లుల్ల లో పలువురు రైతులను కలిసి మహాధర్నాకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రతి రైతుకు షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని, ఎకరానికి రూ. 7,500 రైతు భరోసా కింద పెట్టుబడి సాయం అందజేయాలని, వరికి రూ. 500 బోనస్ ఇవ్వాలన్న డిమాండ్లతో మహాధర్నా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పెద్ద సంఖ్యలో రైతులు తరలిరావాలని కోరారు. రైతులు శ్రీనివాస్‌రెడ్డి, పాపన్న, మారు మురళీధర్‌రెడ్డి, సార్ల రవి, జవిడి మోహన్, రాజేశ్వర్, నవీన్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో సత్తాచాటిన విద్యార్థులకు ఎమ్మెల్యే అభినందన

జగిత్యాల: కరాటేలో మెడల్స్ సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్యే సంజయ్

జగిత్యాల, ఆగస్టు 26: ఇటీవల కరీంనగర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే కుంగ్‌ఫూ పోటీల్లో సత్తాచాటిన విద్యార్థులను ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అభినందించారు. మన్విత 2 గోల్డ్ మెడల్స్, మణిదీప్ 2 గోల్డ్ మెడల్స్, అన్విత గోల్డ్, సిల్వర్, లోకేష్ సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను, కుంగూపూ మాస్టర్‌ను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో కుంగుపు మాస్టర్ వెంకటేశ్వర్లు, విద్యార్థులున్నారు.

ట్రాక్‌కు మరమ్మతులు చేయాలి..

ఎస్‌కేఎన్ఆర్ మైదానంలో ట్రాక్ కు మరమ్మత్తులు చేయాలని, హైమాస్ట్ లైట్ చెడిపోవడంతో రాత్రివేళలో మహిళా వాకర్స్‌కి ఇబ్బందిగా మారిందని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కు వాకర్స్ అసోసియేషన్ బాధ్యులు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు ఎర్ర నర్సయ్య, ప్రధాన కార్యదర్శి పరందాములు, ట్రెజరర్ అంబారీ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

హామాలీల వినతి..

జగిత్యాల రైతు బజార్‌లో హమాలీ కూలీలకు ప్రత్యేక గది ఏర్పాటుకు గతంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ విషయమై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రైతు బజార్లో హమాలీ కూ లీల కోసం ప్రత్యేక గది ని కేటాయించగా, ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ని కలిసి శాలువాతో సత్కరించారు.

నవరాత్రోత్సవాల కరపత్రం ఆవిష్కరణ

జగిత్యాల రూరల్, ఆగస్టు26: జగిత్యాల పద్మనాయక కల్యాణ మండపంలో పద్మనాయక వెలుమ సంక్షేమ మండలి జగిత్యాల వారి ఆధ్వర్యంలో వెలమ గణేశ్ ఉత్సవ కమిటి నవరాత్రి ఉత్సవాల కరపత్రాన్ని సోమవారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకొని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదన్నారు. వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కొన్నేండ్లుగా మట్టిగణపతులను ఏర్పాటు చేస్తుండడం, చదువులో ప్రతిభ చూపిన ఇతర కులస్తుల విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించడం గొప్ప విషయమన్నారు. భవిష్యత్ లోనూ కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు, ప్రధా న కార్యదర్శి వేణుగోపాల్‌రావు, మాజీ అధ్యక్షులు పురుషోత్తంరావు, ముప్పాల రాంచందర్‌రావు, మాజీ ఏఎంసీ చైర్మన్ దామోదర్‌రావు, ఆర్టీఏ మెంబర్ సుధాకర్‌రావు, ప్యాక్స్ చైర్మన్ సాగర్‌రావు, ఆనందరావు, హరిప్రియ, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీకి వినతి

జగిత్యాల, ఆగస్టు 26: తెలంగాణ ప్రైవేట్ ఒకేషనల్ జూనియర్ కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ సభ్యులు సోమవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ టీ జీవన్ రెడ్డికి వినతిపత్రం అందించారు. వోకేషనల్ కళాశాల విద్యార్థుల పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఎంటీఎఫ్, ఆర్టీఎఫ్‌ను విడుదల చేయాలని కోరారు.

జిల్లా అధ్యక్షుడికి సన్మానం

సత్యనారాయణను సన్మానిస్తున్న గ్రామస్తులు

కథలాపూర్, ఆగస్టు 26: కథలాపూర్ మండలం చింతకుంట గ్రామానికి చెందిన చెదలు సత్యనారాయణ మున్నురుకాపు సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికై ఆదివారం ప్రమాణస్వీకారం చేశారు. సోమవారం స్వగ్రామానికి వచ్చిన సందర్భంగా గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కులసంఘాల ప్రతినిధులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

చంపుతానని బెదిరించిన వ్యక్తిపై కేసు

సారంగాపూర్, ఆగస్టు26: ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి చంపుతానని బెదిరించిన వ్యక్తిపై బాధితురాలి ఫిర్యాదు మేరకు సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ దత్తాద్రి తెలిపారు. మండలంలోని రంగసేట గ్రా మానికి చెందిన జీ రంజిత్ ఆదివారం రాత్రి సైద స్వప్న ఇంట్లోకి వెళ్లి పెట్టిన పాత కేసును వాపస్ తీసుకోవాలని లేదంటే చంపుతానని బె దిరించాడు. దీంతో స్వప్న సోమవారం పోలీస్‌స్టేషన్‌లో ఫి ర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ దత్తాద్రి పేర్కొన్నారు.

రైతును రాజుగా చేయడమే లక్ష్యం

మేడిపల్లి, ఆగస్టు 26 : రైతును రాజుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ఈ దిశగానే పంట రుణాలు మాఫీ చేసిందని భీమారం, మేడిపల్లి కాంగ్రెస్ మండలాల అధ్యక్షులు సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి, ఏనుగు రమేశ్‌రెడ్డి అన్నారు. సోమవారం మేడిపల్లి లో వారు విలేకరులతో మాట్లాడారు. రైతులకు పంట రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని తెలిపారు. 70 శాతం రైతులకు పంట రుణమాఫీ జరిగిందని, 30 శాతం రైతులకు ఆన్‌లైన్ సాంకేతిక లోపం వలన పంట రు ణం మాఫీ కాలేదని పేర్కొన్నారు. పంట రుణమాఫీ కాలేని రైతులు ఏఈఓల వద్ద తమ పేర్లను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని నమ్మవద్దన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధానకార్యదర్శి చేపూరి నాగరాజు, బీసీ సెల్ ఉపాధ్యక్షుడు స్వామిగౌడ్, నాయకులు గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, ఉరుమడ్ల నర్స య్య, శ్రీపతి దామోదర్, దాసరి శంక ర్, రాజిరెడ్డి, ఏలేటి మహేశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో గొర్రె మృతి

జగిత్యాల రూరల్, ఆగస్టు26: జగిత్యాల అర్బన్ మండలంలోని మోతే గ్రా మానికి చెందిన దయాల బీరయ్య గొర్రె సోమవారం రోజువారిగా మేత మేస్తుండగా ఐకేపీ కేంద్రం సమీపంలోని వి ద్యుత్ స్తంభం వద్ద లూజ్‌వైర్ తెగి పడింది. గొర్రెలు మేస్తుండగా విద్యుత్ వైర్‌తగిలి మూడు గోర్లు విద్యుత్ షాక్‌కు గురయ్యాయి. ఈ క్రమంలో గమనించిన గొర్రెల కాపరులు రెండింటిని కాపాడగా ఒక గొర్రె మృతి చెందినట్లు పేర్కొన్నారు. గొర్రె మృతి చెందడంతో రూ. 10వేలు నష్టం జరిగిందని బీరయ్య ఆవేదన వ్యక్తం చేశారు.

మాల పోరాట సమితి జేఏసీ

జగిత్యాల రూరల్, ఆగస్టు26: ఎస్సీ వర్గీకరణపై ఇటీవల సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ జగిత్యాల జిల్లాలోని వివిధ మాల సంఘాలకు చెందిన నాయకులు ఏకతాటిపైకి వచ్చి సోమవారం జేఏసీని ఏర్పాటు చేసుకున్నారు. జిల్లా జేఏసీ గౌరవ అధ్